చట్టబద్ధంగా పని చేస్తేనే గుర్తింపు

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

మాట్లాడుతున్న కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

మంచిర్యాల అర్బన్, మార్చి 25: చట్టబద్ధంగా, సక్రమంగా పని చేసిన ప్రతి పోలీస్ అధికారికీ తప్పకుండా గుర్తింపు వస్తుందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అన్నారు. మంగళవారం కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్ కేసుల పరిష్కారం, నేరస్తుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జిషీట్, ప్రస్తుత కేసుల స్థితిగతులు, గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, రోడ్డు ప్రమాదాల కేసుల పరిష్కారం, గంజాయి, నేరాల నియంత్రణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. సాంకేతిక పరిజ్ఞానంతో కేసులను ఛేదించాలని, ఎస్సీ, ఎస్టీ కేసులను పారదర్శకంగా విచారణ జరపాలని తెలిపారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్ల వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి రోజూ ఫిర్యాదుదారులు, బాధితుల సమస్యలు వినేందుకు, పెండింగ్ కేసులను సమీక్షై సమయం కేటాయించాలన్నారు. గంజాయి రవాణాను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి స్వాధీనం కేసుల్లో ప్రతిభ చూపిన అధికారులు, సిబ్బందికి రివార్డులను అందజేశారు. ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, గోదావరిఖని ఏసీపీ రమేశ్, పెద్దపెల్లి ఏపీపీ కృష్ణ, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, ఏసీపీ మల్లారెడ్డి, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏవో శ్రీనివాస్, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేయాలి

కాగజ్‌నగర్, మార్చి 25 : జిల్లాలో చేపట్టిన ఇందిరమ్మ నమూనా ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. కాగజ్‌నగర్ పట్టణంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ నమూనా ఇంటిని మంగళవారంఅదనపు కలెక్టర్ దీపక్ తివారీ, సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లాతో కలిసి పరిశీలించారు. నిర్దేశించిన సమయంలో ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. అనంతరం పట్టణంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్సీ దండె విఠల్‌తో కలిసి పాల్గొన్నారు. తహసీల్దార్ కిరణ్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

కృత్రిమ మేధా ల్యాబ్ ఉపయోగకరం

కాగజ్‌నగర్, మార్చి 25 : కృత్రిమ మేధాను విద్యారంగంలో అమలు చేయడం చాలా ఉపయోగకరమని కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా అన్నారు. కాగజ్‌నగర్ మండలం ఆరెగూడ పాఠశాలలో మంగళవారం కృత్రిమ మేధా ల్యాబ్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువులో వెనుకబడిన, బడి మానేసిన, భాష, గణితం సామర్థ్యాల పెంపునకు కృత్రిమ మేధ ల్యాబ్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యార్థులకు, వారి స్థాయిలకు అనుగుణంగా సాధనతో పాటు, విద్యా బోధన చేస్తుందన్నారు. ఒక కంప్యూటర్ పది మంది ఉపాధ్యాయులతో సమానమని పేర్కొన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ కిరణ్, ఎంఈవో ప్రభాకర్, ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సేఫ్టీ ట్రైపార్టియేట్ సమావేశం నిర్వహించాలి

శ్రీరాంపూర్, మార్చి 25 : సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో మూడు నెలలకోసారి ఏర్పాటు చేయాల్సిన సేఫ్టీ ట్రైపార్టియేట్(రక్షణ)సమావేశం గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు జరిగి 15 నెలలు గడుస్తున్నా పెట్టకపోవడం అన్యాయమని టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సురేందర్‌రెడ్డి అన్నారు. శ్రీరాంపూర్‌లో మంగళవారం ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ బండి రమేశ్‌తో కలిసి మాట్లాడారు. యాజమాన్యం రక్షణ చర్యలను విస్మరించి ఉత్పత్తిపైనే దృష్టిపెట్టడం వల్ల ఇటీవల కాలంలో రామగుండం, బెల్లంపల్లి రీజియన్‌లోని గనుల్లో వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కనీసం కార్మికుడు విధిగా ధరించే పీపీఈ కిట్ కూడా సరఫరా చేయట్లేదంటే యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి స్పష్టంగా కనిపిస్తున్నదని ఆరోపించారు. కార్మికులు రక్షణకు వాడే పరికరాలు, నాణ్యమైన యంత్రాలు, వాటి పరికరాలు సకాలంలో సమకూర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. అధికారులు రక్షణే ప్రథమం అనే సూక్తి నోటీసు బోర్డులకు, కాగితాలకే పరిమితమవుతున్నదని పేర్కొన్నారు. యాజమాన్యం వెంటనే రక్షణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, నాణ్యమైన రక్షణ పరికరాలు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. వేసవి దృష్ట్యా ఓసీపీల్లో షిఫ్టు టైమింగ్స్ సవరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పొగాకు రమేశ్, కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్ రెడ్డి, కేంద్ర కార్యవర్గ సభ్యులు ఎండీ లాల, గోనె స్వామి, ముత్యాల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులకు రక్షణ కల్పించాలి

మంచిర్యాల అర్బన్, మార్చి 25 : న్యాయవాదులకు రక్షణ కల్పించాలని మంచిర్యాల బార్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. పట్టణంలోని జిల్లా కోర్టు ఆవరణలో మంగళవారం జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులను బహిష్కరించి, నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చంపపేట్‌లో జరిగిన న్యాయవాదిని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి డిమాండ్ చేశారు. బార్ అసోసియేషన్ ఎలక్షన్ కమిషనర్ అనిల్ రాజు, స్వామి, జగన్, మురళి, డేగ రవి, రంగు మల్లేశ్, తులా ఆంజనేయులు, శేఖర్, కిరణ్, గోపతి రవి పాల్గొన్నారు.

లక్షెట్టిపేట, మార్చి 25 : స్థానిక న్యాయవాదులు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులు బహిష్కరించారు. ప్రెసిడెంట్ గడికొప్పుల కిరణ్ మాట్లాడుతూ.. న్యాయవాదిని హత్య చేయడం హేయమైన చర్య అని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదుల రక్షణకు వెంటనే ప్రత్యేక చట్టాలను తీసుకురావాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులు గాండ్ల సత్యనారాయణ, రాజేశ్వర్ రావు, భూమ్ రెడ్డి, కోమిరెడ్డి సత్తన్న, కారుకూరి సురేందర్, గోవిందరావు, గుండారపు పద్మ, ప్రదీప్, మల్లికార్జున్, రెడ్డిమల్ల ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి

హాజీపూర్, మార్చి 51 : ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని గుడిపేట బెటాలియన్ కమాండెంట్ వెంకట్రాములు సూచించారు. గుడిపేటలోని ప్రత్యేక తెలంగాణ పోలీస్ బెటాలియన్‌లో మంగళవారం హైదరాబాద్ కేర్ దవాఖాన ఆధ్వర్యంలో పోలీసులు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్థోపెడిక్, మూత్ర పిండాల సంబంధిత వైద్యులు ప్రభాకర్, రమీజ్ పంజ్వని, అస్టిటెంట్ కమాండెంట్లు నాగేశ్వర్ రావ్, కాళిదాసు, బెటాలియన్ యూనిట్ మెడికల్ ఆఫీసర్ సంతోష్ సింగ్, కేర్ దవాఖాన వైద్య సిబ్బందితో పాటు, బెటాలియన్ అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల నుంచి కాపాడండి

బెల్లంపల్లి, మార్చి 25 : బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధి ఒకటో వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ కౌన్సిలర్ పొట్ల సురేశ్ వేధింపుల నుంచి తమ కుటుంబాన్ని కాపాడాలని అదే వార్డుకు చెందిన బండి రమాదేవి ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికంగా మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. బస్తీలో తమ స్థలంలో ఏర్పాటు చేసుకుంటున్న గుడిసెను తన భూమి అంటూ నకిలీ పత్రాలు చూపిస్తున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. నాలుగు రోజులుగా మున్సిపల్ సిబ్బంది, సింగరేణి సెక్యూరిటీ అధికారులు తమ గుడిసె వద్దకు వచ్చి తొలగించే ప్రయత్నాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గుడిసె వద్దకు మంగళవారం సురేశ్ వచ్చి, మొబైల్‌లో ఫొటోలు, వీడియోలు చిత్రీకరించి, ఈ స్థలం తనదేనంటూ బెదిరింపులకు పాల్పడ్డాడని ఆరోపించారు. ఏ కాంగ్రెస్ నాయకుడి వద్దకు వెళ్లినా తనను ఎవరు ఏమీ చేయలేరని నానా హంగామ సృష్టించాడని వాపోయారు. తమ భూమిని ఆక్రమించే ప్రయత్నం పొట్ల సురేశ్‌పై చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులు చిలుక సాయికిరణ్, చిలుక దీక్షరామ్షి తదితరులు ఉన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు నేరం

- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, మార్చి 25 : లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం, చేయించుకోవడం, ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అర్పితా మారంరెడ్డి, అదనపు కలెక్టర్ మోతీలాల్, డీఎంహెచ్‌వో హరీశ్‌రాజ్‌తో కలిసి పీసీపీఎన్‌డీటీ గర్భాధారణ పూర్వ, గర్భస్థ పిండ ప్రక్రియ లింగ ఎంపిక నిషేధ చట్టం, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్‌పై సమావేశం నిర్వహించారు. జిల్లాలో 52 స్కానింగ్ సెంటర్లు పనిచేస్తున్నాయని, 4 ప్రభుత్వ దవాఖానల్లో, 48 ప్రైవేటు వైద్యుల ద్వారా సెంటర్లు కొనసాగుతున్నాయని తెలిపారు. పుట్టబోయేది ఆడ బిడ్డ, మగ బిడ్డ అని తెలియజేయకూడదని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన, చేయించుకున్న, ప్రోత్సహించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలు శిక్ష విధిస్తామని హెచ్చరించారు. కొత్తగా 5 స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన ప్రతిపాదనల్లో అన్ని సౌకర్యాలు కలిగిన సెంటర్లకు అనుమతులు జారీ చేయాలని తెలిపారు. జిల్లాలోని క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ ప్రకారం 268 ప్రైవేటు దవాఖానలు నమోదు చేసుకోవడం జరుగుతుందని, అన్ని కేంద్రాలను బృందాల ద్వారా తనిఖీ చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలోని ఆర్ఎంపీ,పీఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే అందించాలన్నారు. అనంతరం కార్యక్రమం సంబంధిత పోస్టర్లను విడుదల చేశారు. ప్రోగ్రాం అధికారి ప్రసాద్, డాక్టర్ కృపాబాయి, మాస్ మీడియా అధికారి బుక్కా వెంకటేశ్వర్లు, ఎస్‌వో కాంతారావు, ఎన్జీవోలు రాధిక, ఐఎంఏ అధ్యక్షుడు రమణ, సీఐ ప్రమోద్‌రావు పాల్గొన్నారు.

పోస్టర్ విడుదల చేస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులు

ఆదాయ వనరులు పెంపొందించాలి..

జిల్లాలో పురపాలక సంఘాల ఆదాయ వనరులను పెంపొందించాలని కలెక్టర్ అన్నారు. కలెక్టరేట్‌లో మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పారిశుధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. వ్యాపార వాణిజ్య సంస్థల పన్నులతో పాటు, ట్రేడ్ లైసెన్స్‌లు, ఆస్తి పన్నులను వంద శాతం వసూలు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టిన ఎల్ఆర్ఎస్ పథకంలో భాగంగా అర్హులైన అభ్యర్థుల నుంచి రుసుము వసూలు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో చేపట్టిన నిర్మాణాల యాజమానులకు నోటీసులు జారీచేసి, తగు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

ఎల్ ఆర్ఎస్ వందశాతం పూర్తి చేయాలి

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

రెబ్బెన, మార్చి 25 : రెబ్బెన మండలంలో భూముల క్రమబద్ధీకరణ పథకం(ఎల్ఆర్ఎస్) లక్ష్యం 31వ తేదీలోగా 100 శాతం పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. రెబ్బెన మండలంలో మంగళవారం ఆయన పర్యటించారు. మిషన్ భగీరథ మంచినీటి సరఫరా, ఎల్ఆర్ఎస్ పథకం, ఇందిరమ్మ మోడల్ ఇండ్ల నిర్మాణ పనులు తదితర అంశాలను పరిశీలించారు. ఎల్ఆర్ఎస్ పథకం విజయవంతం కోసం కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పర్యటించి, లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకొవాలని, మిషన్ భగీరథ నీరు అందని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలని సూచించారు. ఇందిరమ్మ మోడల్ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసేలా దృష్టి పెట్టాలని ఆదేశించారు. డీపీవో భిక్షపతి, ఎంపీడీవో శంకరమ్మ, హౌజింగ్ డీఈ వేణుగోపాల్, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతితో మరింత బాధ్యత

ఎస్సీ డీవీ శ్రీనివాసరావుకు పూల మొక్క అందజేస్తున్న మెంగారావు

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మార్చి 25 : ఉద్యోగోన్నతితో మరింత బాధ్యత పెరుగుతుందని కుమ్రం భీం ఆసిఫాబాద్ ఎస్పీ డీవీ శ్రీనివాసరావు పేర్కొన్నారు. 1989 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్ మెంగారావు 2018లో హెడ్ కానిస్టేబుల్‌గా, ప్రస్తుతం ఏఎస్ఐగా ఉద్యోగోన్నతి పొందగా మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో డీవీ శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిశారు. పూల మొక్క అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఉత్సాహంగా క్రమ శిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీ సీఐ రాణా ప్రతాప్ ఉన్నారు.

బేషరతుగా క్షమాపణ చెప్పాలి

రామకృష్ణాపూర్ : బండి సంజయ్‌పై ఫిర్యాదు చేస్తున్న నాయకులు

రామకృష్ణాపూర్, మార్చి 25 : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గం ఇన్‌చార్జి రాజా రమేశ్ డిమాండ్ చేశారు. బండి సంజయ్‌పై కేసు నమోదు చేయాలని కోరుతూ మంగళవారం రామకృష్ణాపూర్ పోలీస్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అహంకార పూరితంగా మాట్లాడిన బండి సంజయ్‌పై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆయన పర్యటనను తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడికక్కడ అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఉద్యమ నాయకుడు కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు మానుకొని తెలంగాణకు కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు కంబగొని సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు జాడి శ్రీనివాస్, రామిడి కుమార్, గడ్డం రాజు, టైలర్ రాజు, స్వరూప, మాజీ ప్రజాప్రతినిధులు పోగుల మల్లయ్య, రెవెల్లి ఓదెలు, జిలకర మహేశ్, పారిపెల్లి తిరుపతి, జక్కబోయిన కుమార్, యువ నాయకులు ఆర్నె సతీశ్, కొండ కుమార్, లక్ష్మీకాంత్, చంద్ర కిరణ్, సాయికృష్ణ, దినేశ్, క్రాంతి, నస్పూరి శివ, గోనే రాజేందర్, బూతగడ్డ రమేశ్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్, మార్చి 25 : కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై బీఆర్ఎస్ నాయకులు కాగజ్‌నగర్ రూరల్ పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై నిరాధారమైన వ్యాఖ్యలు చేయడం సరికాదని మండిపడ్డారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం లక్షలాది మంది ప్రజల మనోభావాలు దెబ్బతీయడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బండి సంయ్ కేంద్ర మంత్రి స్థానంలో ఉండి ఇలాంటి ఆరోపణలు ఏయడం సరికాదని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గం కన్వీనర్ లెండుగురే శ్యాంరావ్, నాయకులు రాజు, అంజన్న, శ్రీనివాస్, నరేందర్, శోభన్, రాజేశ్, శ్రీను, రావుజీ, వినోత్ తదితరులున్నారు.

ఇష్టారాజ్యంగా ఇంటి పన్ను వసూళ్లు

సీసీసీ నస్పూర్, మార్చి 25 : మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఇష్టారాజ్యంగా ఇంటి పన్నులు వసూలు చేస్తున్నారని నేతకాని మహర్ సంక్షేమ సంఘం బ్రీదింగ్ కమిటీ చైర్మన్ దుర్గం నర్సయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి గోళ్ల రాజమల్లు ఆరోపించారు. నస్పూర్-శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. మంచిర్యాలలోని భగత్‌సింగ్ నగర్‌లో శనివారం సాయంత్రం దుర్గం స్వామికి చెందిన ఇంటికి లోపల పిల్లలు ఉండగానే తాళం వేసి, మున్సిపల్ సిబ్బంది దుర్మార్గంగా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పన్ను కట్టాలని ఒత్తిడి తేవడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర యూత్ అధ్యక్షుడు అనపర్తి యువరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కామెర ప్రకాశ్, జిల్లా అధ్యక్షుడు సునార్కర్ రాంబాబు, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుమ్మిడి గోపాల్, నాయకులు జాడి ఏసయ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

తాండూర్, మార్చి 25 : మండలంలోని సెయింట్ థెరిస్సా ఇంగ్లిష్ మీడియం పాఠశాలపై విద్యాశాఖ ప్రభుత్వ పరమైన చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షుడు చిలుముల శ్రీకృష్ణదేవరాయలు కోరారు. ఈ మేరకు విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి మంగళవారం మండల విద్యాధికారి మల్లేశంకు వినతి పత్రం అందజేశారు. అధిక ఫీజులు వసూలు చేయడంతో పాటు, ఫీజు చెల్లించలేని కారణంతో విద్యార్థులను ఎండలో నిలబెడుతూ పరీక్షకు అనుమతివివ్వడంలేదని ఆరోపించారు. పాఠశాలలోనే పుస్తకాలు, నోట్ బుక్స్, పెన్నులు, స్కూల్ డ్రెస్సులు, చాక్లెట్లు విక్రయిస్తూ విద్యను వ్యాపారం చేస్తున్నారని మండిపడ్డారు. విద్యాశాఖ అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తల్లిదండ్రులు క్రాంతి కుమార్, దాగం పాపయ్య, ఎండీ అక్బర్, సీతారాం, అయిల్ల సతీశ్, రాజశేఖర్, కౌటం తిరుపతి, కిరణ్, అరుణ్, గణపతి, తిరుపతి న్నారు.

మత్స్య సొసైటీలకు డబ్బు లివ్వాలి

నెన్నెల, మార్చి 25 : మత్స్య సొసైటీల నిర్వహణకు రూ.10 లక్షలు ఇవ్వాలని, అలాగే చాప పిల్లలకు బదులుగా నగదు బదిలీ చేయాలని మత్స్యకారుల సంఘం జిల్లా కార్యదర్శి బోడెంకి చందు అన్నారు. నెన్నెల మండలం ఆవడం గ్రామంలో మంగళవారం తెలంగాణ మత్స్యకారుల కార్మిక సంఘం (టీఎంకేఎంకేఎస్) మండల ముఖ్య బాధ్యత సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న ఇన్సూరెన్స్ ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. చెరువులు కుంటలు కబ్జాల నుంచి కాపాడాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో మత్స్యకారులకు ప్రాతినిధ్యం ఇవ్వాలని, 50 ఏళ్లు నిండిన మత్స్యకారులకు రూ.5వేల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గుమ్ముల ఆశన్న, మంచర్ల రాజేందర్, తోకల సంతోష్, వెంకటేశ్, చంద్రశేఖర్, తోకల మల్లేశ్, భీమన్న, మధు, కిరణ్, నరేశ్, వినయ్ పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ దుకాణాల్లో తనిఖీ

భీమారం, మార్చి 25 : భీమారం మండలంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో మండల వ్యవసాయ శాఖ అధికారి అత్తే సూధాకర్‌తో కలిసి మంగళవారం ఎస్ఐ శ్వేత తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో నకిలీ విత్తనాలు వస్తే తెలియజేయాలన్నారు.

నేటి నుంచి దరఖాస్తుల పరిశీలన

హాజీపూర్, మార్చి 25 : ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపు గ్రామాల్లో(గుడిపేట, నంనూర్, చందనాపూర్, రాపల్లి, కొండపల్లి, కర్నమామిడి, పడ్తన్‌పల్లి, గుల్లకోట, సూరారం)ని మేజర్ డాటర్స్‌కు సంబంధించి పరిహారం కోసం 1351 దరఖాస్తుల వచ్చాయని మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాస్ రావ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకా ఎవరైనా మేజర్ డార్స్‌కు అర్హత ఉండి దరఖాస్తు చేసుకొని వారు ఉంటే మంచిర్యాల ఆర్డీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 26న గుడిపేట, 27వ నంనూర్, 28న చందనాపూర్, 29న రాపల్లి, ఏప్రిల్ 1న కొండపల్లి, 2న కర్నమామిడి, 3న పడ్తన్‌పల్లి, 4న గుల్లకోట, 5న సూరారం గ్రామాల దరఖాస్తుల పరిశీలన ఉంటుందని వివరించారు.

బార్ అసోసియేషన్ ఎన్నిక

చెన్నూర్ టౌన్, మార్చి 25 : 2025-26 సంవత్సరానికి సంబంధించి చెన్నూర్ బార్ అసోసియేషన్ ఎన్నికలు బుధవారం నిర్వహించారు. అధ్యక్షుడిగా మద్ది కార్తీక్ కుమార్, ఉపాధ్యక్షుడిగా ఎస్ రమేశ్, సాధారణ కార్యదర్శిగా ఎస్ నిరంజన్, జాయింట్ కార్యదర్శిగా బీ రాజేశ్, కోశాధికారిగా పీ లక్ష్మణ్, గౌరవాధ్యక్షుడిగా పీ మల్లేశం గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బార్ అసోసియేషన్ సభ్యుల సంక్షేమం కోసం కృషి చేయనున్నట్లు వారు తెలిపారు.

అనుమతిలేని వైద్యం చేస్తే చర్యలు

తాండూర్, మార్చి 25 : క్లీనిక్ పేరిట అనుమతిలేని వైద్యం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని టీజీఎంసీ ఇతికల్ కమిటీ సభ్యుడు ఎగ్గన శ్రీనివాస్ హెచ్చరించారు. తాండూర్ మండల పరిధిలో సోమవారం టీజీఎంసీ, ఐఎంఏ టాస్క్ ఫోర్స్ బృందం నకిలీ క్లీనిక్‌లలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. బోయపల్లి బోర్డులో నిబంధనలకు విరుద్ధంగా హెల్త్ కేర్ క్లీనిక్ నడుపుతూ వైద్యం చేస్తున్న మండల సదానందం క్లీనిక్‌ను తనిఖీ చేశారు. మోతాదుకు మించి యాంటీబయోటిక్, నొప్పి మందులు, ఐవీఫ్లూయిడ్స్ ఇతర హై షెడ్యూల్ మందులు వినియోగిస్తున్నట్లు గుర్తించారు. వాటిని పరీక్షల నిమిత్తం టీజీఎంసీకి పంపి, నివేదికల ఆధారంగా అతడిపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో వైద్యులు ఉదయ్‌కుమార్, అరవింద్, సంతోష్, ప్రవీణ్, రాజు, టాస్క్ ఫోర్స్ బృందం సభ్యులు ఉన్నారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం

కన్నెపల్లి, మార్చి 25 : భీమిని మండలం రాజారం గ్రామంలో రాజారం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నీని మంగళవారం భీమిని ఎస్ఐ విజయ్‌కుమార్, శ్రీరామ సేవా సమితి అధ్యక్షుడు పోతురాజుల లక్ష్మణ్ ప్రారంభించారు. అక్కలపల్లి, వడాల గ్రామాల జట్ల మధ్య మొదటి మ్యాచ్ నిర్వహించారు. నిర్వాహకులు మధు, చిరంజీవి, బాపు, యువకులు, అక్బర్, బానేష్ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ వైద్యుడికి సన్మానం

దండేపల్లి, మార్చి 25 : కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా ఉత్తమ వైద్యుడిగా అవార్డు అందుకున్న క్రాంతి కుమార్(తాళ్లపేట పీహెచ్‌సీ)ను మంగళవారం దవాఖానలో మాలమహానాడు అధ్యర్యంలో సన్మానించారు. మండలాధ్యక్షుడు మాడ దయాకర్, నాయకులు సంతపురి రాజన్న, రాపెల్లి వసంత్, హోహన్‌దాస్, అఖిల్, శ్రీనివాస్, దయానంద్, పున్నం, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గైర్హాజరు కార్మికులకు కౌన్సెలింగ్

శ్రీరాంపూర్, మార్చి 25 : శ్రీరాంపూర్ ఏరియా ఐకే 1ఏ, ఐకే ఓసీపీ, ఏరియా వర్క్‌షాప్, స్టోర్ టింబర్‌యార్డులోని గైర్హాజరు కార్మికులు, వారి కుటుంబాలకు జీఎం ఆఫీస్‌లో మంగళవారం అధికారులు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇన్‌చార్జి జీఎం రాజేందర్, ఎస్‌వోటూ జీఎం సత్యనారాయణ, డీవైజీఎం అరవిందరావు, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా వారి సమస్యలు తెలుసుకున్నారు. డీవైసీఎంవో డాక్టర్ రమేశ్‌బాబు, డీవైపీఎం రాజేశ్, సీనియర్ పీవో అజ్మీరా రమేశ్, రమాచారి, సీనియర్ అసిస్టెంట్ ఆకుల అఖిల పాల్గొన్నారు.

ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి

శ్రీరాంపూర్, మార్చి 25 : శ్రీరాంపూర్ ఏరియాలో ఖాళీగా ఉన్న సర్